మెయిన్
# టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 8
సంచిక :60
పేజీలు : 3
గురువారం
18.09.2025
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## తెలుగు రాష్ట్రాల్లో నిలిచిన ఆరోగ్య సేవలు

- పట్టు వీడాలంటున్న ప్రభుత్వాలు



**టి మీడియా, సెప్టెంబర్ 17, హైదరాబాద్ బ్యూరో :**ఏపీలో ఎన్టీఆర్ వైద్య సేవలు నిలిపివేతకు బకాయిలు ఒక కారణం అయితే యూనివర్సల్ హెల్త్ స్కీమ్ మరో కారణంగా తెలుస్తోంది. ఏడాదికి ఒక్కో కుటుంబానికి రూ. 25 లక్షల చికిత్స ప్రతిపాదనతో.. స్కీమ్ తీసుకురాబోతుంది ఏపీ ప్రభుత్వం. అయితే కొత్త హైబ్రిడ్ విధానంలో తమనూ భాగస్వాములను చేయాలని, స్టేక్ హోల్డర్స్‌గా మార్చాలని ప్రతినిధులు అంటున్నారు . రూట్ మ్యాప్ ఇవ్వడంతో పాటు ఇన్సూరెన్స్ ప్యాకేజీ రేట్స్ తెలియజేయాలన్నారు.తెలంగాణలో అర్ధరాత్రి నుంచి ఆరోగ్యశ్రీ సేవలు నిలిచిపోయాయి. వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ఆరోగ్యశ్రీ సీఈవోతో చర్చలు జరిగినా సమస్య పరిష్కారం కాలేదు. రూ.1,400 కోట్ల బకాయిలు చెల్లించాలని నెట్‌వర్క్ ఆస్పత్రులు డిమాండ్ చేస్తున్నాయి. 10 శాతం బకాయిలు ఇస్తామని ప్రభుత్వం ప్రపోజల్ పెట్టినా.. సేవలు బంద్ వైపే మొగ్గు చూపాయి. మొత్తం బకాయిలు చెల్లించాలని నెట్ వర్క్ ఆస్పత్రులు డిమాండ్ చేస్తున్నాయి.బకాయిలు ఇప్పటివి కావని, అయినా రాజకీయం చేస్తున్నారని మంత్రి దామోదర రాజనర్సింహ ఆగ్రహం వ్యక్తం చేశారు. 2014-15లో నెలకు రూ. 35 కోట్లు మాత్రమే ఇచ్చారన్నారు మంత్రి. 2024 నుంచి రూ. 90 కోట్లు ఇస్తూ వస్తున్నామని మంత్రి చెప్పారు. ఇప్పుడు నెలకు రూ. వంద కోట్లు ఇస్తామని చెప్తున్నా.. నెట్ వర్క్ ఆస్పత్రులు వినడం లేదని మంత్రి దామోదర తెలిపారు. నెలకు రూ. 500 కోట్లు ఇవ్వాలని నెట్‌వర్క్ ఆస్పత్రులు డిమాండ్ చేస్తున్నాయని, అది అసాధ్యమన్నారు.

# గేట్‌వే ఆఫ్ వరల్డ్‌గా..
# హైదరాబాద్

- తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం
- పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి





**టి మీడియా, సెప్టెంబర్ 17, హైదరాబాద్ బ్యూరో :** ప్రపంచ ఉద్యమాల్లో సువర్ణాక్షరాలతో లిఖించదగిన పోరాటం మనదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్?లోని పబ్లిక్? గార్డెన్స్?లో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. గన్?పార్క్?లోని అమరవీరులకు నివాళులు అర్పించారు. అనంతరం పబ్లిక్? గార్డెన్స్?లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. జయజయహే తెలంగాణ రాష్ట్ర గీతాన్ని కళాబృందాలు ఆలపించాయి. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, ప్రజలే రాసుకున్న పోరాట చరిత్ర మనదని, ప్రజలందరికీ ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.పంచఉద్యమాల చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ ఘనత తెలంగాణ సాయుధ పోరాటానిది అని పేర్కొన్నారు. అణచివేత, పెత్తందారీతనం, నియంతృత్వం, భానిసత్వం సంకెళ్లను బద్ధలు కొట్టి స్వేచ్ఛకు ఊపిరి పోయడానికి ఊపిరి వదిలిన వందలాది మంది అమరులకు ఈ సందర్భంగా ఘన నివాళి అర్పిస్తున్నాను. అదే విధంగా డిసెంబర్ 7, 2023 స్వరాష్ట్ర ప్రజాస్వామ్య ప్రస్థానంలో మరోమైలు రాయి అని చెప్పారు. 1948, సెప్టెంబర్ 17 ఈ పోరాటంలో ప్రజలు విజయం సాధించి, స్వేచ్ఛాపతాకను ఎగుర వేశారని గుర్తు చేశారు. తమ సంకల్పానికి నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆశీస్సులు కావాలని, సాయుధ పోరాట స్ఫూర్తితో మొదలైన మన ప్రయాణం. ప్రపంచ వేదికపై తెలంగాణ జెండా ఎగిరే స్థాయికి చేరాలని, ఆ బాధ్యత తమ ప్రభుత్వానిదని, తమకు సహకరించి, ఆశీర్వదించే బాధ్యత ప్రజలదన్నారు.

### చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యత

సాయుధ పోరాట స్ఫూర్తితో నిన్నటి నియంత పాలనను పక్కనపెట్టామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతానికి తమ పాలనలో తావులేదని చెప్పారు. స్వేచ్ఛ, సమాన అవకాశాలు, సామాజిక న్యాయంలో రోల్‌మోడల్‌గా ఉన్నామని తెలిపారు. చదువు ద్వారా యువత సత్తా చాటాలని సూచించారు. భవిష్యత్తులో పాఠశాలల రూపురేఖలు మారబోతున్నాయని, విద్యతోపాటు క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. త్వరలో రాష్ట్ర విద్యా విధానం తెస్తున్నామని ప్రకటించారు.మహిళా మార్టుల ఏర్పాటు : సాయుధ పోరాటంలో మహిళల పాత్ర ఎనలేనిది సీఎం రేవంత్ కొనియాడారు. చాకలి ఐలమ్మ, మల్లు స్వరాజ్యం,ఆరుట్ల కమలాదేవి సత్తా చాటారని గుర్తు చేశారు. డ్వాక్రా ఉత్పత్తుల విక్రయానికి మరిన్ని మహిళా మార్టులు ఏర్పాటు చేస్తామని, రైతుల కోసం తెచ్చే పథకాలు సరికొత్త ఒరవడిని సృష్టిస్తున్నాయని తెలిపారు, ఏ రాష్ట్రం చేయని విధంగా రైతులకు మేలు చేస్తున్నామన్నారు. ఆర్థిక ఇబ్బందులున్నా రైతుల సంక్షేమం విషయంలో రాజీ పడలేదని, సాగు మోటార్లకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని వివరించారు. పారదర్శకంగా పోటీపరీక్షలు నిర్వహించి వేగంగా ఫలితాలు వెల్లడించామన్నారు. సివిల్స్ పరీక్షలు రాసేవారికి ఆర్థిక సాయం అందిస్తుపంచఉద్యమాల



చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ ఘనత తెలంగాణ సాయుధ పోరాటానిది అని పేర్కొన్నారు.

### మూసీ పరిధిలో ఉన్నవారికి ఉద్యోగ, ఉపాధి

హైదరాబాద్‌కు గోదావరి జలాలు తీసుకొస్తున్నామని, కాలుష్యం లేని నగరంగా హైదరాబాద్‌ను మారుస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ అన్నారు. మూసీ నది పక్కన జీవించే పేదలకు మంచి జీవన ప్రమాణాలు, మూసీ పరిధిలో ఉన్నవారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. పర్యాటకులను ఆకర్షించేలా మూసీ నదిని మారుస్తామన్నారు. ఈ ఏడాది డిసెంబరు 9లోగా అనేక అభివృద్ధి పనులు ప్రారంభిస్తామన్నా ఆయన త్వరలోనే మెట్రో విస్తరణ పనులు ప్రారంభిస్తామని తెలిపారు. తెలంగాణ అంటేనే పోరాటాలకు, త్యాగాలకు వేదికని, యువతపాలిట శాపంగా మారిన డ్రగ్స్ సమస్యను అరికడతామని పేర్కొన్నారు.



# 21నుంచి
# బతుకమ్మ సంబురాలు



- కార్యక్రమాల షెడ్యూల్ విడుదల..
- 28న గిన్నిస్ రికార్డ్ స్థాయిలో వేడుకలు..

**టి మీడియా, సెప్టెంబర్ 17, హైదరాబాద్ బ్యూరో:** బతుకమ్మ సంబురాల ను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమైంది. రాష్ట్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఈనెల 21 నుంచి 30వ తేదీ వరకు బతుకమ్మ వేడుకలను జరపనుంది. ఈ మేరకు కార్యక్రమాలకు సంబంధించిన షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఈనెల 21వ తేదీన వరంగల్ జిల్లా వేయి స్తంభాల గుడిలో వేడుకలను ప్రారంభించి.. 30న హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్ వద్ద ముగింపు వేడుకలు జరపనున్నారు.పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే బతుకమ్మ వేడుకలను విజయవంతం చేయాలని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. సంస్కృతి, ప్రకృతి, పర్యాటకంతో మమేకమయ్యేలా వైభవంగా బతుకమ్మ సంబరాలు జరుపుకునేలా ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. సంబురాల్లో భాగంగా సాంస్కృతిక కళాసారథుల సేవలను వినియోగించుకోవాలని కలెక్టర్లకు మంత్రి సూచించారు. హైదరాబాద్‌లో ఎంపిక చేసిన జంక్షన్లు, టూరిజం హోటళ్లు, రైల్వే, బస్ స్టేషన్లు, ఎయిర్ పోర్టులు, యూనివర్శిటీల్లో బతుకమ్మ ప్రతిమలు నెలకొల్పాలని అధికారులకు మంత్రి సూచించారు.

### సంబురాల షెడ్యూల్ ఇలా..

ఈనెల 21న సాయంత్రం వేయి స్తంభాల గుడిలో బతుకమ్మ వేడుకలు ప్రారంభం. అదేరోజు ఉదయం హైదరాబాద్ శివారులో మొక్కలు నాటే కార్యక్రమం. 22న హైదరాబాద్ శిల్పారామం. మహబూబ్ నగర్ పిల్లలమర్రి వద్ద బతుకమ్మ వేడుకలు 23న నాగార్జున సాగర్ బుద్ధవనం వద్ద. 24న జయశంకర్ జిల్లా కాళేశ్వర ముక్తేశ్వర ఆలయం ఆవరణంలో, కరీంనగర్ ఐటీ సెంటర్లో. 25న భద్రాచలం ఆలయం వద్ద, జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్‌లో బతుమకమ్మ వేడుకలు నిర్వహించనున్నారు.25 నుంచి 29వ తేదీ వరకు హైదరాబాద్ స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో బతుకమ్మ ఆర్ట్ క్యాంప్ ఉ26న నిజామాబాద్ అలీసాగర్ రిజర్వాయర్, అదిలాబాద్, మెదక్ జిల్లాల్లో సంబురాలు జరుగుతాయి. అదేరోజు హైదరాబాద్ నెక్లెస్ రోడ్డులో ఉదయం సైకిల్ ర్యాలీ ఉంటుంది. 27వ తేదీ ఉదయం హైదరాబాద్ ట్యాంక్ బండ్ వద్ద మహిళల బైక్ ర్యాలీ. సాయంత్రం ఐటీ కారిడార్‌లో బతుకమ్మ కార్నివాల్. 28వ తేదీన ఎల్బీ స్టేడియంలో 10వేలకుపైగా మహిళలతో గిన్నీస్ రికార్డ్ సాధించేలా బతుకమ్మ వేడుకలు నిర్వహణ. 50 అడుగుల ఎత్తున బతుకమ్మను అలంకరించనున్నారు.29న పీపుల్స్ ప్లాజాలో బతుకమ్మ పోటీలు. డ్వాక్రా సంఘాల ఆధ్వర్యంలో సరస్ ఫెయిర్. అదేవిధంగా హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో ఆర్‌డబ్ల్యూఏ , హైదరాబాద్ సాఫ్ట్‌వేర్ ఎంటర్ ప్రైజస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు, పోటీలు. 30న ట్యాంక్‌బండ్ వద్ద గ్రాండ్ ఫ్లోరల్ పరేడ్. వింటేజ్ కారు ర్యాలీ,బతుకమ్మ లైటింగ్ ఫ్లోట్స్, ఇకెబానా, జపనీయుల ప్రదర్శన నిర్వహిస్తారు. రాత్రికి సెక్రటేరియట్‌పై 3డీ మ్యాప్ లేజర్ షోతో సంబురాలు ముగుస్తాయి.

# రైతు సంక్షేమానికి తెలంగాణ కేరాఫ్

## - మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

3లో..

## సాయుధ పోరాట స్ఫూర్తితో
# భూసంస్కరణలు

- ఏచూరి స్ఫూర్తితో శాస్త్రీయ వాదం కోసం
- సీపీఐ (ఎం) ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబీ



**టీ మీడియా,సెప్టెంబర్ 17,ఖమ్మం ప్రతినిధి:** శాస్త్రీయ సామ్యవాదానికి తిరుగు లేదని సీపీఐ (ఎం) అఖిల భారత ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబీ అన్నారు. మోడీ, షా, ఆర్ఎస్ఎస్ త్రిశూలంలా వ్యవహరిస్తూ మెజార్టీ ప్రజానీకాన్ని మత ప్రాతిపదికన విభజించాలని చూస్తున్నాయని తెలిపారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని సైతం వక్రీకరించేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. సీపీఐ (ఎం) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో బుధవారం రాత్రి నిర్వహించిన ‘ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల ముగింపు సభ’లో బేబీ ముఖ్య వక్తగా హాజరయ్యారు. సీపీఐ (ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ సభకు ముందుగా సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వీరులకు జోహార్లు తెలుపుతూ ఎంఏ బేబీ ప్రసంగించారు. దున్నే వానికి భూమి, భూసంస్కరణల అమలు సాయుధ పోరాట ఫలితం అని తెలిపారు. భూమిని తీవ్ర సమస్యగా చూపింది ఈ పోరాటమేనని చెప్పారు. సాయుధ పోరాట ఫలితంగానే కేరళ, పశ్చిమ బెంగాల్, త్రిపుర రాష్ట్రాల్లో తొలుత భూ సంస్కరణలు అమలు అయ్యాయని, ఆ తర్వాతే దేశవ్యాప్తంగా విస్తరించారని తెలిపారు. ఆర్ఎస్ఎస్ ఎక్కడ స్వాతంత్ర్యం కోసం, నైజాం ప్రభువుకు వ్యతిరేకంగా పోరాడ లేదన్నారు. మోడీ, షాకు మాత్రమే రక్షణ మంత్రిగా వ్యవహరిస్తున్న రాజ్ నాథ్ సింగ్ వీర తెలంగాణ పోరాటానికి మతం రంగు పులుముతున్నారని ఆరోపించారు. ఎర్రజెండా ఉద్యమ కారణంగా... శ్రమజీవుల పోరాట ఫలితంగా తెలంగాణలోని నాటి ఫ్యూడల్ ప్రభుత్వం కూలిందన్నారు. ఎంతో మహత్తర చరిత్ర ఉన్న సాయుధ రైతాంగ పోరాటాన్ని వక్రీకరించటం ఎవరి తరం కాదన్నారు. నెహ్రూ ఏ మతాచారం ప్రకారం తనని ఖననం చేయొద్దని, నారాయణ గురు కులం, మతం లేదని అంటే మహాత్మా గాంధీ వర్క్ ఈజ్ వర్షిప్ ( పని దైవంతో సమానం) అన్న విషయాన్ని గుర్తు చేశారు. అన్ని మతాల ప్రజలు సహజీవనం చేస్తున్న దేశంలో ఆర్ఎస్ఎస్ విద్వేషాలను రెచ్చగొట్టి ప్రయోజనం పొందాలని చూస్తుందన్నారు. గోల్వాల్కర్ ‘బంచ్ ఆఫ్ థాట్స్’ పుస్తకంలో ముస్లిం, క్రిస్టియన్, కమ్యూనిస్టులను శత్రువులుగా పేర్కొన్న విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. భూమి, భుక్తి, విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తితో.. పార్టీ 24వ జాతీయ మహాసభల్లో తీసుకున్న నిర్ణయం మేరకు విశాల ప్రాతిపదికన ఎర్రజెండా ఉనికిని విస్తరింప చేయాలని పిలుపునిచ్చారు. అద్భుతమైన అసాధారణ శ్రామిక వర్గ నేతగా సీతారాం ఏచూరి ని గుర్తుంచుకోవాలని ఎంఏ బేబీ అన్నారు. ఏచూరితో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.

మిగతా 3లో..

## ప్లాస్టిక్‌ను నిషేధించాలి




**టీ మీడియా, సెప్టెంబర్ 17 ,ఆత్మకూరు:** ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో ప్లాస్టిక్ నిషేధించాలని పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి ఆత్మకూరు మున్సిపాలిటీ కమిషనర్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎండి రహమతుల్లా, పట్టణ అధ్యక్షులు నల్గొండ శీను తులసిరాజు యాదవ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున ప్లాస్టిక్ కవర్లను నిషేధించాలని దీనికి ఆత్మకూరు పట్టణ ప్రజలు సహకరించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పురపాలక సంఘ కార్యాలయం ప్రజాపాలన దినోత్సవం



**టీ మీడియా, సెప్టెంబర్ 17,మేడ్చల్:**తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా, పురపాలక సంఘ కార్యాలయం ప్రాంగణంలో కమిషనర్ శ్రీ ఎన్. వెంకటేశ్వర నాయక్ చేతుల మీదుగా జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఇట్టి కార్యక్రమంలో సయ్యద్. మతీన్ గండి మైసమ్మ దుందిగల్ తహశిల్దార్, జి. ప్రభాకర్ రెవెన్యూ ఆఫీసర్, బి. లక్ష్మయ్య మేనేజర్, బి. సురేందర్ నాయక్ అసిస్టెంట్ ఇంజనీర్, ఇతర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్వచ్ఛతా ఈ సేవా కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించబడింది. అనంతరం అవగాహన ర్యాలీ నిర్వహించబడింది.అదేవిధంగా, గండి మైసమ్మ%-%మేడ్చల్ రోడ్డులో పేరుకుపోయిన చెత్తను తొలగించే కార్యక్రమం చేపట్టారు భవిష్యత్తులో రహదారి పై వెళ్ళు పాదచారులు,వాహనదారులు చెత్త వేయకుండా ప్రత్యేక చర్యలు చేపట్టబడడం జరిగినది. ఎవరైనా చెత్తను రోడ్డు మీద వేస్తే వారికి ఫైన్ విధించబడును,చట్టపరమైన చర్యలు తీసుకోబడును అని అన్నారు

## బీసీ ప్రజా సంఘంజిల్లా అధ్యక్షులు గా ప్రసాద్



**టీ మీడియా,సెప్టెంబర్ 17,రామగుండం ప్రతినిధి:**తెలంగాణ బీసీ ప్రజా సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గా రాళ్లబండి ప్రసాద్ ను తెలంగాణ బీసీ ప్రజా సంఘం రాష్ట్ర,వ్యవస్థాపక అధ్యక్షులు నాయిని భరత్ బుధవారం నియమించారు.ఈ సందర్భంగా కార్యక్రమంలో తెలంగాణ బీసీ ప్రజా సంఘం రామగుండం నియోజకవర్గ అధ్యక్షులు పోలవేణి నరేశ్ తదితరులు పాల్గొన్నారు.ఈ పదవి రావడానికి కృషిచేసిన రాష్ట్ర జిల్లా నాయకులకు ప్రసాద్ ధన్యవాదాలు తెలిపారు.పెద్దపల్లి జిల్లాలో ఉన్న అన్ని మండలాల్లో కమిటీలు వేసి కార్యకర్తల్ని నియమించి బిసి ప్రజా సంఘాన్ని మరింత ముందుకు తీసుకెళ్తాం అని ముఖ్యంగా మహిళలకి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతదని అని ఆయన అన్నారు.

## జాతీయ జెండాను ఆవిష్కరించిన

**-ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు**



**టీ మీడియా, సెప్టెంబర్ 17,మేడ్చల్:**మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గండిమైసమ్మలోని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా జిల్లా కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు . అనంతరం జాతీయ గీతాలపన చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, తాజా మాజీ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్వలు



**టీ మీడియా, సెప్టెంబర్ 17, రామకృష్ణాపూర్:**క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ లోని సిపిఐ పార్టీ కార్యాలయంలో బుధవారం తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య పాల్గొని పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు, పట్టణ కార్యదర్శి మిట్టపెల్లి శ్రీనివాస్ లు మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాటం చేసి సుమారు మూడు వేల గ్రామాలనువిముక్తి చేసి 10 లక్షల ఎకరాల భూమిని ప్రజలకు పంపిణీ చేసిన ఘనత కమ్యూనిస్టు పార్టీది అని చెప్పారు.ఈ పోరాటం లో సుమారు 4500 మంది కమ్యూనిస్టు నాయకులు,కార్యకర్తలు మరణించటం జరిగిందని అన్నారు. ఇప్పటికైన పాలక ప్రభుత్వాలు తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను పాఠ్య పుస్తకాలలో చేర్చి తెలంగాణా విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఇప్పకాయల లింగయ్య,కాదండి సాంబయ్య,మిట్టపల్లి పౌలు,మహిళ నాయకురాలు గాజుల మణెమ్మ,సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్‌గా జాలే శ్రీను యాదవ్




**టీ మీడియా సెప్టెంబర్ 17 కామేపల్లి:**మండలంలోని గ్రామానికి చెందిన యువకుడు సేవ భావం కలిగిన వ్యక్తికీ నేషనల్ హ్యూమన్ రైట్ ప్రొటెక్షన్ కమిటీ తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ గా జాలే శ్రీను యాదవ్ నియామకం ఎన్ హెచ్ ఆర్ పి సి అధ్యక్షురాలు లక్ష్మీ చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్న జాలే శ్రీను యాదవ్ ఈ సందర్భంగా జాలే శ్రీను యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే ప్రజల సంక్షేమానికి శక్తివంచన లేకుండా సలహాలు పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ గా అందిస్తానని ఆయన పేర్కొన్నారు సమాజంలో జరిగే ఏ విధమైన అసమానతలు అవకతవకలు అసాంఘిక కార్యకలాపాలపై ప్రశ్నిస్తూ మీ హక్కుల కోసం అలాగే ప్రజల హక్కుల కోసం సమాజంలో సేవ చేస్తూ ప్రజల సంక్షేమం రక్షణ కోసం కృషి చేసే బాధ్యత తనపై ఉందని ఆయన పేర్కొన్నారు తనపై నమ్మకంతో తెలంగాణ రాష్ట్రం పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ గా నియమించిన పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## 15 రోజులుగా రాని నల్లా నీళ్లు

**-ఖాళీ బిందెలతో మహిళల ఆందోళన**



**టి మీడియా, సెప్టెంబర్ 17,రాయిక ల్** బీవీరాపూర్ గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద బిందెలతో రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 15 రోజులుగా నల్లా నీరు రాకపోవడంతో దగ్గరలో ఉన్న వ్యవసాయ బావులు, వాడుకలలో లేని చేత బావులు నుండి నీరు తెచ్చుకొని త్రాగడంతో విష జ్వరాలు వస్తున్నాయని, అధికారులకు నాయకులకు పలుమార్లు విన్నవించుకున్న ఎలాంటి స్పందన లేదని, నీరు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని ఆగ్రహం వ్యక్తం చేశారు. రహదారిపై నిలబడి పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టి అధికారులు నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ బిందెలతో నిరసన తెలిపారు. వెంటనే అధికారులు, నాయకులు స్పందించి త్రాగునీరు అందించాలని, లేనిచో గంటల తరబడి రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తామని హెచ్చరించారు. విషయం తెలుసుకున్న అధికారులు తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో మహిళలు శాంతించారు.

# రైతు సంక్షేమానికి తెలంగాణ కేరాఫ్

- అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసమే కుల గణన
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**టీ మీడియా,సెప్టెంబర్ 17,పాల్వంచ:** తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ఐడిఓసి కార్యాలయంలో రాష్ట్ర వ్యవసాయ, సహకార మార్కెటింగ్ మరియు చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లాకు విచ్చేసిన మంత్రి కి ఇల్లందు క్రాస్ రోడ్ లో గల సింగరేణి గెస్ట్ హౌస్ లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పూలమొక్క అందించి స్వాగతం పలికారు. అనంతరం మంత్రి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఐ డి ఓ సి కార్యాలయం లో జాతీయ పతాక ఆవిష్కరణ లో కార్యక్రమానికి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు మంత్రికి స్వాగతం పలికారు. అనంతరం మంత్రి జాతీయ పతాక ఆవిష్కరణ చేసి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లా ప్రజలకు తన సందేశాన్ని అందించారు.. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దార్శనిక నాయకత్వంలో ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి తెలిపారు. విద్యుత్తు, నీటిపారుదల, వ్యవసాయం, పరిశ్రమలు, ఐటీ, ఉపాధి, సంక్షేమ రంగాల్లో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని చెప్పారు. ఇందిరమ్మ ప్రజా పాలనలో ప్రజల హక్కులు కాపాడబడుతున్నాయని, రైతు రుణమాఫీ, రైతు భరోసా, రైతు భీమా వంటి పథకాల ద్వారా రైతు సంక్షేమానికి తెలంగాణ కేరాఫ్‌గా నిలిచిందని పేర్కొన్నారు.జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ.. సీతారామ ప్రాజెక్ట్‌తో నీటి కల నెరవేరిందని, ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ స్థాపనతో జిల్లాకు ఖ్యాతి తెచ్చిందని, భద్రాచలానికి రాకపోకల సౌకర్యం కల్పించేలా రైల్వే లైన్ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు. కొత్తగూడెం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్, రింగ్ రోడ్, బైపాస్ రోడ్, నేషనల్ హైవే పనులు కూడా ప్రగతిలో ఉన్నాయని వివరించారు. సింగరేణి సంస్థను బలోపేతం చేయడం, భవిష్యత్‌లో థర్మల్ సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేయడం పట్ల ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్, జిల్లా అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ విద్యా చందన, బీసీ సంక్షేమ అధికారి విజయలక్ష్మి, జిల్లా అధికారులు, ఉద్యోగులు, బీసీ సంఘం నాయకులు వెంకటాచారి , వారాధి సత్యనారాయణ , బసవపాత్రుని తిరుపతి , వారాధి రామాచారి , బి. సాంబయ్య , ఎస్. కృష్ణమాచారి , కూరపాటి లింగాచారి , పొడిచేటి వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

## సాయుధ పోరాట స్ఫూర్తితో

# భూసంస్కరణలు




### వక్రీకరణ సాధ్యం కాదు: తమ్మినేని



బీజేపీ, ఆర్ఎస్ఎస్ ఎంత ప్రయత్నించినా తెలంగాణ సాయుధ పోరాట వక్రీకరణ సాధ్యం కాదని సీపీఐ (ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం అన్నారు. సెప్టెంబర్ 17వ తేదీని ఆయా పార్టీలు విద్రోహ దినం, విలీన దినం, విమోచన దినంగా పేర్కొంటున్నాయి అన్నారు. ఎవరెలా చెప్పినా సాయుధ పోరాటం ఎర్ర జెండా పోరాటం తప్ప మరి ఏదీ కాదన్నారు. నెహ్రూ సైన్యం కమ్యూనిస్టులను బలిగొనేందుకు వచ్చింది తప్ప నిజామును లొంగ తీసుకునేందుకు కాదన్నారు. ఒకవేళ లొంగ తీసుకునేందుకు వస్తే రాజ్ ప్రముఖ్ హోదా ఇచ్చేది కాదన్నారు. రూ. లక్షల విలువైన భరణాలు ప్రసాదించేది కాదని తెలిపారు. కమ్యూనిస్టుల పోరాట ఫలితంగా 3,000 గ్రామాలకు విముక్తి లభించిందని తెలిపారు. ఈ సభలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, రాష్ట్ర కమిటీ సభ్యులు మాచర్ల భారతి, మచ్చా వెంకటేశ్వర్లు, ఏజే రమేష్, బుగ్గ వీటి సరళ, కళ్యాణం వెంకటేశ్వరరావు, బండి రమేష్, వై. విక్రమ్, సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, ఎం. సుబ్బారావు, చింతలచెరువు కోటేశ్వరరావు, పి. సోమయ్య, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల పార్టీ నాయకులు మాదినేని రమేష్, బండి పద్మ, అన్నవరపు సత్యనారాయణ, లిక్కి బాలరాజు, మడుపల్లి గోపాలరావు, శీలం సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. సభ ప్రారంభానికి ముందు సదానందం నేతృత్వంలో ప్రజానాట్యమండలి కళాకారులు ఆలపించిన 'సాయుధ రైతాంగ పోరాట గీతాలు' ఆకట్టుకున్నాయి.

# దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల కరపత్రాల ఆవిష్కరణ

**-గుడికి విరాళం ఆలయ నూతన కమిటి**



**టీ మీడియా,సెప్టెంబరు 17, పెబ్బేరు :** వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయంలో నూతనంగా ప్రతిష్టించిన శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి అమ్మవారి ఆలయంలో దేవి శరన్నవరాత్రులఉత్సవాలు పురస్కరించుకొని అమ్మవారి ఆలయంలో కరపత్రాలకు ఆలయ అర్చకులకు ప్రత్యేక పూజలు నిర్వహించి దేవీ నవరాత్రుల కరపత్రాలు ఆవిష్కరణ చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈ శరన్నవరాత్రులు సందర్భంగా 11 రోజులు పాటు నిర్వహిస్తున్న కార్యక్రమానికి నూతన కమిటీని ఎన్నిక చేయడం జరిగిందని ఆ కమిటీ ద్వారానే శరన్నవరాత్రులు ఉత్సవాల కార్యచరణతో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు అలాగే 11 రోజులపాటు అమ్మవారు వివిధ అలంకరణలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ప్రతి రోజు చండీ హోమం మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ, అల్పాహారం కార్యక్రమం కూడా ఉంటుందని అమ్మవారి (దీక్ష ) మాలధారణ వేసే భక్తులు ఆలయ కమిటీ సభ్యులను సంప్రదించగలరని తెలియజేశారు ఈ కార్యక్రమం సందర్భంగా అమ్మవారి ఆలయానికి తలకంటి సుదర్శన్ రెడ్డి 10,051- రూపాయలువిరాళాలు అందించారు ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి వడ్డే ఈశ్వర్ హనుమంత్ రెడ్డి శ్రీనివాసులు శ్రీనివాస్ గౌడ్ మేకల ఎల్లయ్య బసాల వెంకటేశ్వర్ రెడ్డి మునీశ్వర్ నాయుడు టీవీఎస్ షోరూం బుజ్జి తలకంటి సుదర్శన్ రెడ్డి ధరూర్ శ్రీనివాసులు మధు ప్రదీప్ గౌడ్ బాలవర్ధన్ చిన్న రాములు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ ఆటోమొబైల్స్

# విడిభాగలు పట్టివేత

- డొంక కదిలించిన
- స్పీడ్ సెర్చ్ అండ్ సెక్యూరిటీనెట్‌వర్క్స్



**టీ మీడియా, సెప్టెంబర్ 17, హైద్రాబాద్ :** హైద్రాబాద్ లో ప్రముఖ ఆటోమొబైల్స్ కంపెనీలు కి చెందిన అసలును పోలీన నఖిలి లు అమ్ము తున్న నకిలీ డొంక కదిలించిన స్పీడ్ సెర్చ్ అండ్ సెక్యూరిటీనెట్‌వర్క్స్ వివరాలు పరిశీలన చేస్తే.. ట్రేడ్ మార్క్,కాపీరైట్ చట్టం ఉల్లాంఘన చేయడం ద్వారా నకిలీ ఆటోమొబైల్స్ విడిభాగలు అమ్మకం ను అడ్డగించి రాజమోహల్లా ని సుల్తాన్ బజా ర్ పోలిస్ లు అరెస్ట్ చేసారు.అతనుఅమాయక కస్టమర్లను మోసం చేసి, చట్టవిరుద్ధంగా సులభంగాడబ్బు సంపాదించడం ద్వారా అవసరమైన ఉత్పత్తులను విక్రయిస్తున్నాడు.






పోలీస్‌లు తెలిపిన వివరాలు ప్రకారం.. స్పీడ్ సెర్చ్ అండ్ సెక్యూరిటీ నెట్‌వర్క్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన గుడ్డి భరత్ దర్యాప్తు అధికారం పొందాడని , హోండా మోటార్‌సైకిల్ అండ్ స్కూటర్ యొక్క ట్రేడ్‌మార్క్, టీ వి ఎస్ మోటార్ ,కాపీరైట్‌లను ఉల్లంఘించే పార్టీలపై చట్టపరమైన చర్య తీసుకోవడానికి తనకు అధికారం ఇచ్చిందని పేర్కొన్నారు . అతనుచేసిన ఫిర్యాదు లోని వివారాలు ప్రకారం ప్రఖ్యాత బ్రాండ్ల నకిలీ నకిలీ ఆటోమొబైల్స్ విడిభాగలు హైద్రాబాద్ పి.ఎస్. సుల్తాన్ బజార్ పరిధి లో, బాలాజీ ఆటో మొబైల్స్ కి చెంధిన రాజమోహల్లా విక్రయించడం వల్ల వినియోగదారుల మోసం,ప్రభుత్వ కంపెనీలకు ఆదాయ నష్టం వాటిల్లిందని ఫిర్యాదు ఆరోపించింది.హైదరాబాద్‌లో ఈ నకిలీ ఉత్పత్తులను కలిగి ఉండి విక్రయిస్తున్నట్లు గురించి ప్రత్యేకంగా పేర్కొన్నారు.కాపీరైట్ చట్టం , బి ఎన్ ఎస్ యొక్క సంబంధిత విభాగాలను ఉల్లంఘించినట్లు పేర్కొంటూ, ఈ నకిలీ ఉత్పత్తులను అమ్మడంలో పాల్గొన్న నేరస్థులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు కోరారు. డి వేణు ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సి ఆర్ పి సి 210 /2025 సెక్షన్(లు) 318(4).349(%ఎ) దీచీూ.63 జూ% ,హెచ్ ఎన్ఎస్ కాపీ రైట్ యాక్ట్ సెక్షన్ 63లో కేసునమోదు చేశారు అటువంటి కార్యకలాపాలలో పాల్గొనే అటువంటి తెలియని వ్యక్తులు/సంస్థలు ఈ అక్రమ వాణిజ్యంలో మునిగిపోవడం ద్వారా 63, 65 కాపీరైట్ చట్టం, బిఎన్ఎస్‌ల సెక్షన్ 318 మొదలైన నిబంధనలను స్పష్టంగా ఉల్లంఘిస్తున్నాయని మరింత సమర్పించబడిందినకిలీ విక్రయించే దుర్మార్గపు కార్యకలాపాలలోపాల్గొంటున్నారని ఎస్ ఐ తెలిపారు.

## పోలీస్ స్టేషన్ లో ప్రజాపాలన దినోత్సవం



**టీ మీడియా, సెప్టెంబర్ 17, ఆత్మకూరు:** తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా బుధవారం ఆత్మకూరు పోలీస్ స్టేషన్ లో ఆత్మకూరు సిఐ శివకుమార్ జాతీయ పతకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాలపన చేశారు. సిఐ మాట్లాడుతూ చరిత్రలో ఈరోజు యొక్క ప్రత్యేకతను గుర్తు చేసుకోవడం జరిగింది. అనాది కాలం నుండి తెలంగాణకు అత్యంత వైభవమైన చరిత్ర ఉందని,అఖండమైన వారసత్వం ఉందనీ, దేశంలోనే పేరు పొందిన శాతవాహన చక్రవర్తుల పాలనకు తొలి మూలాలు తెలంగాణలోనే ఉన్నాయన్నారు. ప్రజల రక్షణ ధ్యేయంగా విధులు నిర్వహించి ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలందించాలని సూచించారు. పోలీసు అధికారులు, సిబ్బంది మరింత సమన్వయంతో నీతిగా, నిజాయితీగా విధులు నిర్వహించి వనపర్తి జిల్లా పోలీసుకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకొని రావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు సిఐ శివకుమార్, ఎస్ఐ నరేందర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## రేంద్ర మోదిజన్మదినం వేడుకలు

**రక్తదానం చేసిన యువకులు**



**టీ మీడియా,సెప్టెంబర్ 17: ఎండపల్లి:** నరేంద్ర మోది 75వ జన్మదినం వేడుకలు బీజేవైఎం యూవ మోర్చా యూత్ అధ్యక్షులు జక్కుల సాగర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని రాజరంపల్లి ఎస్ ఆర్ గార్డెన్ లో యువకులు నరేంద్ర మోది జన్మదినం పురష్కరించుకొని కేక్ కట్ చేసి స్వీట్ లు పంచి రక్త దానం శిబిరం నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా 75మంది యువకులు రక్తదానండొనేట్,చేసారు. కార్యక్రమంలో భాగంగా తెలంగాణ విమోచనదినోత్సవం,విశ్వకర్మ జయంతి వేడుకలు నిర్వహించారు.అనంతరం కుల వృత్తుల వారికి శాలువలతో సన్మానించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగాజగిత్యాల జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు,జిల్లా ప్రధాన కార్యదర్శులు పిల్లి శ్రీనివాస్,నలువాల తిరుపతి, గుజ్జుల వేణుగోపాల్ రెడ్డి, కన్నం అంజయ్య, కొమ్ము రాంబాబురావు హన్మంత రావు వన్నెల అంజిరెడ్డి,ఏలేటి భాస్కర్ రెడ్డి, అమరగొండ దివాకర్, జిట్టవేణి రమేష్, సిగిరి ఆనంద్,గోపన వేణి గంగాచలం, వేనంక మహేందర్,ఆకుల మధుసూదన్,వ్యాల పున్నమిరెడ్డి,నాయకులుఈర్ల నవీన్,తిరుమల ప్రమోద్,జెల్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శులు , కార్యదర్శులు,బూత్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.